తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
12 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :




# యూరియా కోసం రైతుల ధర్నా..

✧ ఒక కిలోమీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్
✧యూరియా కోసం పడి కాపులు కాసిన రైతన్న ఒక్కసారిగా రోడ్డు మీద పడిన సంఘటన గుర్రంపోడు మండల కేంద్రంలో చోటు చేసుకుంది

**గుర్రంపోడు సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** యూరియా కోసం పడి కాపులు కాసిన రైతన్న ఒక్కసారిగా రోడ్డు మీద పడిన సంఘటన గుర్రంపోడు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గురువారం ఉదయం గుర్రంపోడు మండల రహదారిపై రైతులు యూరియా కోసం ధర్నా చేపట్టడం జరిగింది. అయితే గత కొన్ని రోజులుగా యూరియా కోసం గుర్రంపోడు మండల కేంద్రంలోని ఆగ్రో ఫామ్ వద్ద వేచి చూసి సహనం కోల్పోయిన రైతులు.. ఒక్కసారిగా వందల సంఖ్యలో వచ్చి భారీ ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. నాటు వేసిన 20 రోజులకు యూరియా చల్లాల్సి ఉండగా సుమారు 50 రోజులు దాటిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి యూరియా చల్లకపోవడం వలన పంట చేతికి వస్తుందా రాదా అనే నమ్మకం లేదని రైతులు వాపోతున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి పెట్టుబడుల కోసం అప్పు తెచ్చి మరీ నాటు వేసాము అని తెలిపారు. ఇక ఈ ధర్నా వల్ల సుమారు ఒక కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించడంతో స్థానిక ఎస్ఐ మధు తన పోలీస్ సిబ్బంది వచ్చి రైతుల తోటి సంబంధిత అధికారులతో మాట్లాడి యూరియా మీకు తప్పకుండా పంపిణీ చేస్తామని వారికి నచ్చజెప్పడంతో రైతులు ధర్నాని విరమించారు.

## యూరియా పంపిణీ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు..

### పట్టాదారు పాస్ పుస్తకం చూపిస్తేనే యూరియా టోకెన్లు..



**తుంగతుర్తి సెప్టెంబర్ 11 (జనంసాక్షి)** యూరియా పంపిణీ గురించి రైతు లు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులకు సరిపడా యూరియా తెచ్చేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తుంగతుర్తి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు అన్నారు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూప్రతి రైతు తప్పనిసరిగా పట్టాదార్ పాస్ పుస్తకం తో పాటు ఆధార్ కార్డు ఉంటేనే యూరియా కు సంబంధించిన టోకెన్లు ఇస్తామని అన్నారు  ఒక ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది ఆధార్ కార్డులు చూపించి  యూరియా బస్తాలు తీసుకుని వెళ్లడం వల్ల  అక్రమాలకు వీలు కలుగుతుందని అన్నారు దీని నివారించడం కోసమే ప్రతి రైతు తమ ఒరిజినల్ పట్టాదారు పాస్ పుస్తకం లేక జిరాక్స్ పట్టాదారు పాస్ పుస్తకం తో పాటు ఒరిజినల్ ఆధార్ కార్డు తో రావాలని అన్నారు దీనివల్ల యూరియా పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు ఈ విధానాన్ని తీసుకువచ్చామని అన్నారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఇంకా త్వరలో రైతులకు సరిపడే అందుబాటులోకి తెచ్చేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు.

## తల్లిదండ్రులే పిల్లలకు మొదటి గురువులు

**కోదాడ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** తల్లిదండ్రులే పిల్లలకు మొదటి గురువులు అని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహం (బి)లో  సంక్షేమ అధికారి సిహెచ్ పద్మ అధ్యక్షతన నిర్వహించిన పేరెంట్స్ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు సమాజ రూపకర్తలు అని, ఉత్తమ సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర ఎనలేనిది అన్నారు. ప్రతి విద్యార్థి లో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని దానిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. మిగతా 2లో

## జనంసాక్షి కథనానికి స్పందన



**మునుగోడు సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** జనం సాక్షి కథనానికి స్పందించిన అధికారులు. మునుగోడు మండల కేంద్రం స్థానిక ప్రయాణికుల ప్రాంగణం చుట్టూ పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న స్థలాన్ని గ్రామపంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి ఈనెల నాలుగో తారీఖున ప్రచురితమైన కథనం లిఅడవిని తలపిస్తున్న ప్రయాణికుల ప్రాంగణంలి ప్రజల ప్రాణాలు ప్రభుత్వానికి పట్టదా?, ప్రజా ప్రతినిధులు లేకపోతే ప్రభుత్వ అధికారులు పట్టించుకోరా!, చీడపురుగులతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు,అనే కథనానికి మిగతా 2లో

## ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే నా లక్ష్యం : ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట సెప్టెంబర్ 11, (జనంసాక్షి):** అశ్వారావుపేట నియోజకవర్గ  ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణలి మండల వ్యాప్తంగా పర్యటించారు ఈ సందర్భంగా పలువురికి ప్రభుత్వం తరపున మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి అందించారు. బచ్చువారిగూడెం గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు ఊట్లపల్లి గ్రామంలో విద్యుత్ షాక్కు గురై మరణించిన కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా చెక్కు అందజేశారు మండల కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించి రూ.13 కోట్ల 81 లక్షలతో మండల వ్యాప్తంగా నిర్మించనున్న బీటీ రోడ్ల పనుల వివరాలు తెలియజేశారు మున్సిపాలిటీ పరిధిలో గల పసుపులేటి నాగేశ్వరమ్మ అత్యవసర సర్జరీ నిమిత్తం 1,50,000 /- రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు నారంవారిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.4 లక్షల వ్యయం తో నిర్మించనున్న టాయిలెట్ల కు శంకు స్థాపన చేశారు అదే విధంగా అచ్యుతాపురం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించ నున్న ప్రహరీ గోడకు కూడా శంకుస్థాపన చేశారు.నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్, వీరభద్ర రావు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీలు ఏకమై ఐక్య ఉద్యమాలు చేయాలి

◆తెలంగాణ అమరుల చరిత్రను భావి తరాలకు తెలియజేసేందుకే వారోత్సవాలు

◆ఘనంగా ప్రారంభమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** దేశంలో కమ్యూనిస్టు పార్టీల మధ్య ఐక్యత లోపించడంతో భూమి కోసం,భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్నారని జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ నెల 17 వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను గురువారం మాజీ ఎంపీ ధర్మబిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం వేల మంది బలిదానాలతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయడం కోసమే సీపీఐ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా 500 సంస్థానాలను విలీనం చేయడంతో పాటు పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ఎందుకు సంకోచిస్తుందో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట సమయంలో లేని బీజేపీ హైదరాబాదులో కార్యక్రమాన్ని నిర్వహించడం తగదన్నారు. నిజాం రాజులు ప్రతిదానికి పన్నులు వేస్తే నేడు



కేంద్ర ప్రభుత్వం జీఎస్టీతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. జీఎస్టీ స్లాబులను తగ్గించి ఓట్ల కోసం ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని,దీనికి కారణం కేంద్ర ప్రభుత్వమే అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు చేసేందుకు కమ్యూనిస్టులు కలసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా నాయకులు చామల అశోక్ తల్లిదండ్రులు చామల లచ్చయ్య,విజయలక్ష్మి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ నాయకులు ఖమ్మంపాటి అంతయ్య సీపీఐ జెండాను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్లంల యాదగిరి, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, సీనియర్ నాయకులు ఖమ్మంపాటి అంతయ్య, సీనియర్ జర్నలిస్ట్ దేగల జనార్ధన్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్, సిపిఎం జిల్లా నాయకులు బుర్రి శ్రీరాములు, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, ఏఐటీయూసీ జిల్లా నాయకులు జి.రాజారామ్ ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్, ధరావత్ శివరాం, ప్రముఖ న్యాయవాదులు తలమల హస్సేన్, పెండ్ర కృష్ణ, గాలి కృష్ణ, దంతాల పద్మ రేఖ, దేశగాని హేమలత, పొదిలి వెంకటమ్మ, చామల దమయంతి, వాడపల్లి వెంకన్న, ఐతరాజు లింగయ్య రిక్షా యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ జార లక్ష్మయ్యకు ఘన నివాళులు

**టేకులపల్లి, సెప్టెంబర్ 11(జనంసాక్షి):** టేకులపల్లి మండలంలోని ఉమ్మడి బోడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా 15 సంవత్సరాలు తన సేవలను ప్రజలకు అందించి ప్రజల మన్ననలు పొంది ఉత్తమ సర్పంచ్ గా,గొప్ప పరి పాలన దక్షకుడిగా, మార్గదర్శిగా , సేవకుడిగా బోడు గ్రామ పంచాయతీ, ఒక నాయకుడిగా మండల ప్రజలకు చిరస్మరణీయుడుగా ఎదిగిన మాజీ



సర్పంచ్ జార లక్ష్మయ్యకు పదవ వర్ధంతి సందర్భంగా బోడు, కొప్పు రాయి గ్రామపంచాయతీ ప్రముఖులు, ప్రజలు గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## జనంసాక్షి కథనానికి
# స్పందన


అడవిని తలపిస్తున్న
ప్రయాణికుల ప్రాంగణం
05 Sep 2025 - Page 5
https://epaper.janamsakshi.org/clip/391133

స్పందించి ప్రజా ప్రతినిధులు లేకపోతే ప్రభుత్వ అధికారులము మేమున్నా మంటూ గ్రామపంచాయతీ సెక్రటరీ డోజర్ సహాయంతో ప్రాంగణం చుట్టూ ఉన్నటువంటి పిచ్చి మొక్కలను శుభ్రం చేయించారు,దీంతో కాలనీవాసులు, ప్రయాణికులు గ్రామ పంచాయతీ సెక్రటరీకి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు పె న్షన్ పెంచి ఇవ్వాలి

**నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి**

**ఈ నెల 15వ తారీకున ఎం ఆర్ ఓ కార్యాలయ దిగ్భందనం, 20వ తారీకు గ్రామ పంచాయతీల ముందు జరిగే దీక్షలను విజయవంతం చేయండి యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ**

భువనగిరి, సెప్టెంబర్ 11(జనం సాక్షి)
వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6000 చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచి ఇవ్వాలని కండరాల క్షీణతతో పూర్తిగా మంచానికి పరిమితమైన వికలాంగులకు 15వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేస్తామని ఎంఆర్పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ హెచ్చరించారు. భువనగిరి పట్టణం లోని ఎస్ వి హెూటల్ కాన్ఫరెన్స్ హాల్ లోఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీన మండల రెవెన్యూ కార్యాలయాల దిగ్బంధనం మరియు 20వ తేదీన గ్రామ పంచాయతీల ముందు జరిగే దీక్షలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15 నఎం ఆర్ ఓ కార్యాలయం ముట్టడి మరియు 20వ తేదీన గ్రామ పంచాయతీల ముందు జరిగే దీక్షలను విజయవంతం చేయడం కోసం వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు వేలాదిమందిగాపాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ, గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, సూరారం రాజు మాదిగ,బాలేంల నరేష్ మాదిగ, గూడెపు నరేష్ మాదిగ, పారుపల్లి రాములు, నడుమల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి సంఘం రద్దు రాజ్యాంగ విరుద్ధం

**లింగ్డో కమిటీ సిఫార్సులు అమలు చేయాలి**

**ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు ముడవత్ జగన్ నాయక్ డిమాండ్**

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటి గుర్తింపు విద్యార్థి సంఘాన్ని రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ముడవత్ జగన్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం పదవి కాలం పూర్తికాకముందే పక్షపాత ధోరణితో రద్దు చేయడం, కనీసం యూనియన్ సభ్యులకు కూడా సమాచారం ఇవ్వకుండా యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ రాజ్యాంగ విరుద్ధంగా రద్దు చేయడం దుర్మార్గపు చర్య అని ఎస్ఎఫ్ఐ



నల్లగొండ జిల్లా కమిటీ అభిప్రాయపడుతుందని అన్నారు. అడ్మినిస్ట్రేషన్ తీసుకున్న నిర్ణయం లింగ్డో కమిటీ సిఫారసులను ,రాజ్యాంగం విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు కల్పించిన హక్కులను ఉల్లంఘన చేయడమే. క్యాంపస్ లో వైస్ ఛాన్సలర్ రాజకీయ దురుద్దేశ్యంతో వ్యవహరిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ నిర్ణయం విద్యార్థి హక్కులనే కాదు, యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తిపై నేరుగా దాడి చేయడమేనని,యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ తక్షణమే యూనియన్ రద్దు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని, లింగ్డో కమిటీ సిఫారసులను అమలు చేయాలని,రాజ్యాంగబద్దంగా గుర్తింపు సంఘం పదవీకాలం పూర్తిచేసుకునే అవకాశం కల్పించాలని,రాజ్యాంగ దురుద్దేశ్యంతో వ్యవహరించకుండా ఉండాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## తల్లిదండ్రులే పిల్లలకు మొదటి గురువులు

వసతి గృహాల్లో ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తున్నదని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు ప్రతి మీటింగ్ కు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో వసతి గృహ



సంక్షేమ అధికారి సిహెచ్ పద్మ, మున్సిపల్ డిఈ సాయి, లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు సుశీల భాయి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## రైతులకుయూరియాఅందించడంలో
# ప్రభుత్వంవిఫలం

**సిపిఎం మండల కార్యదర్శులు**

**పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్**

**వేములపల్లి సెప్టెంబర్ 11(జనంసాక్షి):** ఈ ఏడాదిలో ముందస్తుగా వర్షాలు పడి ప్రాజెక్టులలో పూర్తి స్థాయిలోనీరురావడంతో



రైతులు ముందస్తు పంటలుసాగు వేయడం జరిగిందని వేములపల్లి, మాడ్గులపల్లి సిపిఎం మండల కార్యదర్శులు పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్ లు అన్నారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూరైతులుసాగుచేసిన మెట ్టవరిపంటలు సకాలంలో యూరియాఅందించకపోవడంతోపైరుఎదుగుదల నిలిచి పోవడమే కాకుండా పైరు పొట్ట దశదాటిపోతుందన్నారు. దీంతో రైతాంగం ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఉంటుందని ఈ నష్టానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటి వరకు మొదటి దఫా యూరియా వేయడం జరగలేదని రైతులు నిరాశ నిస్పృహలతో ఉన్నారని వేలాది రూపాయలుపెట్టుబడి పెట్టి సాగుచేసిన పంటలకు యూరియా వేయక పోవడంతో ఫలితం శూన్యం అయ్యే పరిస్థితి ఉందని రైతులు ఆందోళనచెందుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు లేకుండా యూరియా ను దిగుమతి చేసుకోవడం లో విఫలమై ఒకరిపై ఒకరు కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు తప్ప రైతు లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యాయని ఆయన ఆరోపించారు. కేవలం కంటి తుడుపు చర్యగా వారానికి ఒకరోజుమాత్రమే యూరియాను కొంత మందికి మాత్రమే అందించి తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్నారు తప్ప రైతులకు అవసరమైన యూరియా అందించ డంలో ఘోరంగా విఫలమైన ప్రభుత్వం వెంటనే యూరియాను అందిం చాలని లేని పక్షంలో ఉమ్మడి వేములపల్లి మండల పరిధిలోని ప్రాథమికవ్య వ్యవ సాయ సహకార సంఘాల వద్ద ఆందోళన చేపడ తామని హెచ్చరించారు. ఈసమావేశంలో రైతు సంఘం నాయకులు పాల్వాయి రాంరెడ్డి మండలకమిటీ సభ్యులు వడ్డగాని సైదులు గౌడ్, కోడిరెక్క వెంకన్న ,నరసింహారావు బొమ్మగాని ఎల్లయ్య ,బంటు ఎల్లయ్య, నాయకులు పుట్ట రేణయ్య, భారీ వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ 50వ వసంతంలో అడుగుపెట్టిన శుభ సందర్భంగా

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :**
ఇస్రో యొక్క గ్రౌండ్ సెగ్మెంట్ విభాగాలలో ఒకటైన ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ కమాండ్ నెట్‌వర్క్ (ఇస్ట్రాక్) 50వ వసంతం లో అడుగుపెట్టిన శుభ సందర్భంగా , ఏడాది పొడవునా జరిగే స్వర్ణోత్సవ వేడుకలు సెప్టెంబర్ 10, 2025న ఇస్ట్రాక్ ముఖ్య కార్యాలయం బెంగళూరు లో ఇస్రో చైర్మన్ డా. వి నారాయణన్ ప్రారంభించారు. అన్నిఇస్రో సెంటర్స్ డైరెక్టర్స్, డిప్యూటీ డైరెక్టర్స్, ప్రాజెక్ట్ డైరెక్టర్స్, ఇస్ట్రాక్ పూర్వ డైరెక్టర్స్ వంటి ప్రముఖుల సమక్షం లో ఇస్ట్రాక్ ప్రస్తుత, పూర్వ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బెంగళూరులో ప్రధాన కార్యాలయం కలిగిన ఇస్ట్రాక్, సెప్టెంబర్ 06, 1976న శ్రీహరికోట లో స్థాపించబడింది. భూమి పరిశీలన, అంతరిక్ష శాస్త్రం, అంతర్ గ్రహ ఉపగ్రహాలు, ఇస్రో యొక్క అన్ని లాంచ్ వెహికల్ మిషన్‌ల కోసం గ్రౌండ్ సెగ్మెంట్ నెట్‌వర్క్‌ను అందించి, ఇతర ఏజెన్సీల లాంచ్ వెహికల్ మిషన్‌లకు మద్దతు ఇవ్వడం బాధ్యత, భారతదేశం, విదేశాలలో విస్తరించి ఉన్న స్టేషన్లతో, ఇస్ట్రాక్, డీప్ స్పేస్ ట్రాకింగ్, అంతరిక్ష పరిస్థితుల అవగాహనను నిర్వహిస్తుంది, భారతదేశ అంతరిక్ష ప్రయత్నాల విజయంలో కీలక పాత్ర పోషిస్తుంది. 1976 నుండి, ఇస్ట్రాక్ ప్రారంభ ఉపగ్రహ ప్రయోగాల నుండి సమకాలీన అంతర్ గ్రహ అన్వేషణ మిషన్‌లు, రాబోయే రోజుల్లో మానవ అంతరిక్ష ప్రయాణ మిషన్‌ల వరకు ఇస్రో యొక్క మిషన్‌లను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించింది. లిఇంత అద్భుతమైన వేడుకల్లో ఇస్రో మాజీ చైర్మన్లు, ఇస్ట్రాక్ మాజీ డైరెక్టర్లు, ఇస్ట్రాక్ సాధించిన వివిధ విజయాలను



ప్రశంసించారు. ఇస్రో యొక్క అంతరిక్ష అన్వేషణ మిషన్ల సమయంలో ఇస్ట్రాక్ లో గడిపిన రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమం లో శ్రీహరికోటలోని ఒకే స్టేషన్ నుండి ప్రారంభమయి మిషన్ ఆపరేషన్లు, డీప్ స్పేస్ ట్రాకింగ్ అంతరిక్ష నిఘాలో సామర్థ్యాలతో కూడిన విస్తారమైన ప్రపంచ నెట్‌వర్క్‌గా ఇస్ట్రాక్ విశాల పరిణామాన్ని ప్రదర్శించింది. ఈ సందర్భంగా గత నెల అంతరిక్షంలోని ఐ ఎస్ ఎస్ లోకి యాక్సియం-4 ద్వారా వెళ్లి సురక్షితంగా భూమికి తిరిగి వచ్చిన రెండవ భారతీయ గగనయాత్రి (ఆస్ట్రోనాట్) గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా తన అంతరిక్ష ప్రయాణ అనుభవాలని పంచుకోవడం జరిగింది. ఇంత కీలకమైన శ్రీహరికోట స్టేషన్





ప్రస్తుత అధిపతిగా మన సూర్యాపేట జిల్లా పిల్లలమర్రి వాస్తవ్యులు చెరుకుపల్లి వెంకటరమణ, ఇస్రో శాస్త్రవేత్త, అన్ని రాకెట్ ప్రయోగాల్లో ట్రాకింగ్ సపోర్ట్ అందించి, ఇస్రో విజయాల్లో కీలక పాత్ర పోషించడం మన జిల్లాకు ఎంతో గర్వకారణం అని సూర్యాపేట జిల్లావాసులు చెరుకుపల్లి వెంకటరమణ కు అభినందనలు తెలిపారు.

# ప్రజల ప్రేమ, సహకారంతో ప్రజా ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేస్తాం!

- 1.00కోటి రూపాయల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో ఎల్ఐసి ఆఫీస్ నుండి దేవి టాకీస్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 2.00కోట్లు రూపాయల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో కోర్టు నుండి పేట చెరువు వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన
- వార్డు వార్డుకి సిసి రోడ్ల, అండర్ డ్రైనేజీ మంజూరు, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం
- పేదోడి కంచంలో సన్నబియ్యం, ప్రజా ప్రభుత్వంలో కడుపునిండా అన్నం
- దేవరకొండ పట్టణంలో పండగలా సాగిన "జనహిత మార్నింగ్ వాక్" కార్యక్రమం:నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ,సెప్టెంబర్ 11 (జనంసాక్షి)**
దేవరకొండ పట్టణ కేంద్రంలోని 5వ వార్డులో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతో కలసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పర్యటించారు. పట్టణ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులు తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో తెలుసుకుంటూ, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తున్నారు. రైతు రుణమాఫీ , రైతు భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలకు ప్రజల్లో మంచి స్పందన ఉంది అన్నారు. పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేయాలనే ధృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వార్డులలో నూతనంగా సీసీ రోడ్ల, అండర్ డ్రైనేజీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,వివిధ హొదాల్లో ఉన్న నాయకులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ మాజీ కౌన్సిలర్లు,అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# సైన్స్ సెమినార్ జిల్లాలో రెండవ స్థానం

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోడంగిపర్తి

**మునుగోడు సెప్టెంబర్ 11(జనం సాక్షి):**
మునుగోడు నియోజక వర్గ పరిధి చండూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంచికంటి గోపమ్మ మెమోరియల్ బోడంగిపర్తి కి చెందిన విద్యార్థిని యం అక్షర ఈనెల మూడవ తారీకు మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్ పోటీలలో మండల నుండి ప్రథమ స్థానం దక్కించుకుంది. గురువారం రోజు జరిగిన జిల్లా సైన్స్ సెమినార్ లో క్వాంటం ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్ %ఒ% చాలెంజర్స్ అనే టాపిక్ పై జిల్లాలో రెండవ స్థానం కైవసం చేసుకున్న సందర్భంగా విద్యార్థినికి పాఠశాల అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపారు,తదనంతరం జిల్లా కేంద్రం డైట్ పాఠశాలలో సైన్స్ సెమినార్ కు సంబంధించిన బృందం షీల్డ్,ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఎంజీఎం బోడంగిపర్తి హెచ్ఎం వి సుధాకర్ రెడ్డి,సైన్స్ విభాగానికి చెందిన జి శంకర్ రెడ్డి,ఎస్ బ్రహ్మాచారి తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు కేటీఎస్ విద్యార్థిని

**దేవరకొండ,సెప్టెంబర్ 11 (జనంసాక్షి)**



STATE COUNCIL EDUCATIONAL RESEARCH & TRAINING GOVT. OF TELANGANA
EDUCATION DEPARTMENT NALGONDA.
DISTRICT LEVEL NATIONAL SCIENCE SEMINAR - 2025
CERTIFICATE OF PARTICIPATION
Jury Member / Guide Teacher / Group Member District Level National Science Seminar - 2025
Quantum Age Begins : Potentials & Challenges organized On 11th September 2025 at DIET College, Nalgonda.
Vanam Laxmipathi
Bollaram Bixpathi

తెలంగాణ రాష్ట్ర మండలి విద్యా పరిశోధన మరియు శిక్షణ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న జాతీయ సైన్స్ సెమినార్-2025 జిల్లాస్థాయిలో దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని షాపియా కౌసర్ ప్రదర్శన రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికైంది. గురువారం నల్గొండ డిఐఈటీ కళాశాలలో జరిగిన సెమినార్‌లో 'క్వాంటం యుగం ఆరంభం -అవకాశాలు మరియు సవాళ్లు 'అనే అంశంపై జరిగిన సెమినార్‌లో షాపియా కౌసర్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైన కు జిల్లా సైన్స్ అధికారి వనం బిక్షపతి ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిమర్ల రాజ్ కుమార్, ప్రిన్సిపల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ అన్వర్ హుస్సేన్ మరియు ఉపాధ్యాయ బృందం షాపియా కౌసర్ ను అభినందించారు.





పి.ఏ.పల్లి మండలం మల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి అమ్మ అయిన దేశిడి యశోదమ్మ దశదినకర్మలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్గూరి వల్లపు రెడ్డి,మాద సుధాకర్ గౌడ్,పి.ఏ.పల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్, ఎన్.విష్ణువర్ధన్ రెడ్డి,రమావత్ హరి రాథోడ్, ,వంగాల కృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి,నరసింహ,చిలుముల అనిల్ కుమార్ తదితరులు హాజరయ్యారు.
**జనంసాక్షి,పి.ఏ.పల్లి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రైతులకు అవసరమైన

# యూరియా సకాలంలో అందించాలి

- పంట సాగు చేసిన రైతులకు ప్రభుత్వ రికార్డులతో సంబంధం లేకుండా యూరియా సరఫరా చేయాలి
- సాగు భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలి రాష్ట్ర ప్రభుత్వం
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కామేపల్లి మండల కేంద్రంలో రైతులు ప్రదర్శన నిరసన - ధర్నా
- కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియా సకాలంలో అందించకుండా,గిట్టుబాటు ధర లేకుండా కుట్ర
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ




**కామేపల్లి,సెప్టెంబర్11(జనం సాక్షి):** వ్యవసాయ సాగు భూములు ఉన్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జారీ చేయాలి అని, యూరియా సకాలంలో అందించాలి,పాస్ పుస్తకాలు లేని రైతులకు కుడా యూరియా సరఫరా చేయాలని,పత్తి దిగుమతి తూకం కొనసాగించాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం కామేపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ రైతులు ప్రదర్శన నిరసన ధర్నా నిర్వహించారు అనంతరం తహశీల్దార్ కార్యాలయం వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కామేపల్లి మండలంలో గత100 సంవత్సరాల నుంచి మూడు, నాలుగు తరాల నుంచి వ్యవసాయ భూమి సాగు చేస్తున్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని మండలంలో పోరంబోకు. ఈనం భూములు, ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూములు సాగు దారులకు పట్టాదారు పాస్ పుస్తకాలు భూ భారతి చట్టంలో భాగంగా మంజూరు చేయాలని కోరారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను పరిశీలించి జాబితా నుంచి తొలగించాలని,సాదా బైనామ్ ప్రకారం ప్రస్తుత సాగుదారులకు పడ్డదారుపాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి యూరియా సకాలంలో దిగుమతి చేసుకోకపోవడం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల ఫ్యాక్టరీతో పాటు వర్షాలు ఉన్న పరిశ్రమను ఉత్పత్తి నిలిపివేయడంతో యూరియా కొరత ఏర్పడిందని రైతులకు అవసరమైన యూరి యా సకాలంలో అందించాలని కోరారు.అనేక ప్రాంతాల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు లేవనే పేరుతో రైతులకు యూరియా సరఫరా చేయటం లేదని ప్రభుత్వ రికార్డులలో నమోదు కాని రైతులకు ఆధార్ కార్డును ఆధారంగా చేసుకొని యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు భారతదేశంలో పత్తి దిగుబడులు వచ్చి మార్కెట్లో విక్రయించే సమయంలో విదేశీ పత్తి దిగుమతి పై ఉన్న 11% తుకం ఎత్తివేసి అమెరికా నుంచి 40 లక్షల వేళ పత్తి దిగుమతి చేయటం వలన బహిరంగ మార్కెట్లో పత్తి ధరలు పడిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఉందని విదేశీ దిగుమతి తూకం పునరుద్ధరణ చేయాలని డిమాండ్ కామేపల్లి మండల డిప్యూటీ తహశీల్దార్ రఫీ ఉద్దీన్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, జిల్లా సినీయర్ నాయకులు ఇంజం నాగభూషణం, సిఐటియు జిల్లా నాయకులు బాదావత శ్రీను నాయక్,కామేపల్లి మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాయల సత్యనారా యణ, సకినాల శ్రీనివాసరావు, వ్యవ సాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అంజ య్య, కొల్లిపాక రామకృష్ణ, వీరభద్రం, ఉసేన్, అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలి

**జాతీయ మానవ హక్కుల సంఘం కార్యదర్శిగా భోగరాజు సత్యనారాయణ**


NATIONAL HUMAN RIGHTS
ANTI CORRUPTION & ANTI CRIME BUREAU OF INDIA
B. SATHYA NARAYANA
APPOINTMENT LETTER
Joint Secretary
National
for the location
India
In response your best performance regarding social service you are here by nominates as the same with immediate effect, further I expect you to abide all responsibilities to enhance and develop the welfare of our esteemed organization
Date of Issue: 01-09-2025
Valid 12 Months from Date of Issue
Dr. K.S. Jothiswar Reddy
National President
UNITED NATIONS
Niti Aayog

**దేవరకొండ,సెప్టెంబర్ 11(జనంసాక్షి)** సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని,రాజ్యాంగం కల్పించిన చట్టాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ మానవ హక్కుల సంఘం జాయింట్ సెక్రటరీ భోగరాజు సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 వ సంవత్సరం నుండి జాతీయ మానవ హక్కుల సంఘం లో జిల్లా స్థాయి నుండి పనిచేస్తూ ప్రస్తుతం జాతీయ స్థాయి కార్యదర్శి గా నల్గొండ జిల్లా డిండి (గుండ్లపల్లి) మండలం టి. గౌరారం గ్రామానికి చెందిన భోగరాజు సత్యనారాయణ ను నియమిస్తూ జాతీయస్థాయి ప్రెసిడెంట్ డాక్టర్ కె ఎస్ జ్యోతీశ్వర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారని వారు తెలిపారు. మానవ హక్కులు ప్రాథమిక మానవ అవసరాలను ప్రతిబింబించే విధంగా అవి ప్రాథమిక ప్రమాణాలను ఏర్పాటు చేస్తాయని, అవి లేకుండా ప్రజలు గౌరవంగా జీవించలేరు అని మానవ హక్కులు సమానత్వం, గౌరవం, గౌరవం, స్వేచ్ఛ న్యాయం గురించి. వివక్షత నుండి స్వేచ్ఛ, జీవించే హక్కు, వాక్ స్వేచ్ఛ, వివాహం కుటుంబ హక్కు విద్య హక్కు మానవ హక్కులు అందరికీ సమానంగా, విశ్వవ్యాప్తంగా ఎప్పటికీ ఉంటాయి అని మానవ హక్కులు సార్వత్రికమైనవి, అందరికీ ఒకే విధంగా ఉంటాయని వారు తెలిపారు.

## తడికలపూడి పంచాయతీ కార్యదర్శి గోపాలకృష్ణ సస్పెన్షన్



**టేకులపల్లి, సెప్టెంబర్ 11(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని తడికల పూడి గ్రామపంచాయతీ కార్యదర్శి ఓర్సు గోపాలకృష్ణను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యదర్శి గోపాలకృష్ణ అక్రమ సంపాదన కోసం ఒక ముఠా లో చేరి మహబూబాబాద్ పట్టణంలో అక్రమంగా నకిలీ మద్యం తయారు చేస్తున్న ముఠా అరెస్ట్ కావడం,వారి వద్ద నుండి సుమారు 4 లక్షల విలువ గల నకిలీ మందును మహబూబాబాద్ జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం విధితమే. ఆగస్టు 21న మహబూబాబాద్ టౌన్ పోలీస్లు, ఎక్సైజ్ పోలీసులు ఇల్లందు రోడ్డు లోని జ్యోతిబసు నగర్ కాలనీలో ఇనాని రాజగోపాల్ అనుమతని గోదాములో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా నకిలీ/కల్తీ మద్యం తయారు చేస్తుండడాన్ని పట్టు కున్నారు. విచారణ కుబీలగాగా ఓర్సు గోపాల కృష్ణ కూడా ముఠాలో పాత్రధారుడు కావడంతో మహ బూబాబాద్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపడం తో అధికారుల నివేదిక ప్రకారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.



## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**చంద్రుగొండ, సెప్టెంబర్ 11( జనం సాక్షి ):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా కల్పించడంతో ఎలక్ట్రిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ప్రైవేటు ఎలక్ట్రీషియన్ %డ% టెక్నిషియన్స్ ట్రేడ్ యూనియన్ చంద్రుగొండ మండల%శీ% ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు దాసరి కృష్ణ లక్ష్మణ్ ఆసిఫ్ అతీకుర్రహ్మాన్ నజీర్ రవి అక్బర్ గోపాల్ సతీష్ మరియు మండల మైనారిటీ నాయకులు అన్వర్ హుస్సేన్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యం



**చింతలపాలెం(జనంసాక్షి)** గ్రామీణ విశ్లేషణ పటం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్న ఆంధ్ర లయోలా వ్యవసాయ కాలేజ్ విద్యార్థులు మరియు గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం,గుడిమల్కాపురం గ్రామంలోని అంజనేయస్వామి ఆలయం ముందు ఆంధ్ర లొయోలా కాలేజీ ఆధ్వర్యంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ మరియు ఫీల్డ్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం నుండి శాస్త్రవేత్తలు హాజరయ్యారు.చాలా మంది రైతులు కూడా ఈ %ూ=ూ% లో పాల్గొన్నారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు చి.నరేష్,పి.అక్షిత్ గ్రామ రైతులతో మాట్లాడి ,ప్రస్తుతం గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.మేము రైతులతో కలిసి మ్యాప్ పై చార్టులు,బార్ గ్రాఫ్‌లు,వెన్ డయాగ్రామ్,ప్రాబ్లమ్ ట్రీ వేశాము.గ్రామంలో లభ్యమయ్యే వనరులను ఆ మ్యాప్‌లో చూపించి,వాటి గురించి వివరించాము .అలాగే గ్రామ సమస్యలపై చర్చించాము .ఈరోజు మేము పెద్దిరెడ్డి పత్తి పొలాన్ని నరేష్,అక్షిత్ సార్ లతో కలిసి సందర్శిం చాము.పత్తిలో ఫ్యూసారియం విల్ట్ వ్యాధి కనిపించింది.ఈ వ్యాధికి పరిష్కారంగా రసాయన పద్ధతి: COC 3 గ్రాములు మరియు ప్లాంటోమైసిన్ ఒక గ్రామును ఒక లీటర్ నీటిలో కలిపి సోయిల్ డ్రెంచింగ్ విధానం ద్వారా వాడాలి అని నరేష్ సర్ సూచించారు.జీవ పద్ధతి: ట్రైకోడెర్మా 3 గ్రాములు లేదా ప్సూడోమోనాస్ 3 గ్రాములు ను ఎరువుతో కలిపి వేరుజోన్ వద్ద వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శ్రాస్తవేతలు నరేష్,అక్షిత్ సాయి, హరీష్,ఆంధ్ర లొయోలా కాలేజీ విద్యార్థులు శ్రీలత,శ్రీ స్వాతికా,జాహ్నవి ,సౌమ్యశ్రీ,జాహ్నవి మెహర్మాణి,దివ్య సాయి,రేణుక,సాయి హర్షిత మరియు గుడిమల్కాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఎర్రబోయినపల్లిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**కల్లూరు సెప్టెంబర్ 11(జనంసాక్షి)**

ఎర్రబోయినపల్లి గ్రామంలో ప్రజలసమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గురువారం నిరసన చేపట్టారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తన్నీరు క్రిష్ణార్జునరావు మాట్లాడుతూ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు..గ్రామంలో ప్రధానరహదాకి ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో వర్షపునీరు రోడ్లపైకి వస్తుందని వెంటనే శాశ్వతంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, పరిసరాలను బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేయాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు., అర్హులైన వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు వెంటనే కొత్తపింఛన్లు మంజూరు చేయాలన్నారు. కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి యస్ కే సైదులుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దోమతొట్టి పుల్లయ్య,తిగుళ్ళ బాబు,తాళ్ళ వెంకటేశ్వరరావు,శీలం స్వామి,బీరవల్లి బాబు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## 13న సత్తుపల్లిలో జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**కల్లూరు సెప్టెంబర్ 11(జనంసాక్షి):**



పెండింగ్లో ఉన్న కేసులను రాజీ చేసుకోవాలనుకునేవారు. ఈ నెల 13న సత్తుపల్లి కోర్టులో జరిగే "లోక్ అదాలత్"కు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కల్లూరు ఎస్ ఐ డి. హరిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసులలో ఉన్న ఇరు పార్టీలు పరస్పరం రాజీ పడి లోక్ అదాలత్కు హాజరైతే, ఆ కేసులను పూర్తిగా పరిష్కరించి మూసివేస్తారని వివరించారు. కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏమైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించవచ్చని సూచించారు.

# విపత్తు ప్రమాదాలు వస్తే సమాచారం ఇవ్వండి



**కోదాడ, సెప్టెంబర్ 11( జనంసాక్షి):**

కోదాడ పట్టణంలో ఉన్న ఆదిత్య స్కూల్ విద్యార్థులు విహారయాత్రలో భాగంగా బాలాజీ నగర్ లో ఉన్న అగ్నిమాపక కార్యాలయాన్ని సందర్శించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అగ్నిమాపక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫైర్ అధికారులు మాట్లాడుతూ వరద సమయం లో , ఏదైనా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సిబ్బందికి ఎలాంటి సమాచారం ఇవ్వాలో విద్యార్థులకు వివరించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో.. అలాగే అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సిబ్బంది అధికారులు ఎలాంటి సేవలు అందిస్తారో విద్యార్థులకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఫైర్ సిబ్బంది అధికారులు చేసే సేవలు అభినందనీయమని వారిని శాలువ కప్పి ఆదిత్య స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో.. ఫైర్ స్టేషన్ అధికారులు సుబ్బిరామి రెడ్డి, శ్రీనివాస్ రావు, సురేందర్ రెడ్డి, సత్యనారాయణ,మహేష్, ప్రవీణ్,భాస్కర్, మట్టయ్య, రవి. మరియు ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ కొండపల్లి హైందవి మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మృతి చెందిన వీరభద్ర రావుకు టిడిపి కు నివాళి



మధిర, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):

నిన్న సాయంత్రం 4గంటలకు తన మిర్చి తోటలో అరక పాటు చేయిస్తున్న టిడిపి కార్యకర్త రైతు గడిపూడి వీరభద్రరావు పిడుగుపడి మరణించారు. గురువారం వారి పార్థివ దేహానికి ఖమ్మం జిల్లా పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వీరభద్రరావు మరణం తెలుగు దేశం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. మృతి చెందిన గుడిపూడి వీరభద్రరావుకి తెలుగు దేశం పార్టీ సభ్యత్వం ఉండుట వలన ప్రమాద భీమా తాలూకు 5లక్షల రూపాయల క్లయిమ్ము మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి తగు సమాచారం అందించటం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు ,యువత నాయకులు దౌపాటి అనిల్,వూట్ల నవీన్,వూట్ల చినికృషమూర్తి, పుచ్చకాయల వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.



# నాగయ్య మృతదేహానికి నివాళులర్పించిన వెంకట్ రెడ్డి

### రూ . 5 వేలు నగదు ఆర్థిక సహాయం

**మాడ్గులపల్లి సెప్టెంబర్ 11(జనంసాక్షి):**

గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధప డుతున్న మాడ్గులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామానికి చెందిన కొమ్ము నాగయ్య మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మండల తాజా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొమ్మకల్లు గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మారుతి వెంకట్ రెడ్డి గురువారం కొమ్ము నాగయ్య నివాసం లోని మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిమనోధైర్యం కల్పించి తక్షణ సహాయంగారూ.5000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మకల్లు గ్రామ పంచాయతీ తాజామాజీఉపసర్పంచ్ పగిడిపల్లి నాగరాజు, మాజీ సర్పంచ్ చింతమళ్ళ జనార్ధన్, నక్కసైదులు, మరసాని రాఘవరెడ్డి, చింతమళ్ల మోహన్ ,కొమ్ము.అశోక్,కాతోజు. వెంకన్న ,రెడ్డపాక.నగేష్,మెండు వెంకట్ రెడ్డి, నూకపంగ. శ్రీనివాస్, రెడ్డపాక. ప్రవీణ్, రెడ్డపాక నవీన్,మెండు కొండల్ రెడ్డి , బొమ్మకంటి మల్లేష్,కేషబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హింస,వెట్టిచాకిరి అణచివేతకు వ్యతిరేకంగా పుట్టిన చైతన్యమే తెలంగాణ సాయుధ పోరాటం



**మధిర, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :**

హింస,వెట్టిచాకిరి అణచివేత నుంచి పుట్టిన చైతన్యమే తెలంగాణ సాయుధ పోరాటం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను మధిర మండల పరిధి తొండల గోపవరం గ్రామంలోని రైతాంగ సాయుధ పోరాట యోధులు నల్లమల గిరిప్రసాద్ స్మారక వద్ద గురువారం ప్రారంభమయ్యాయి.ముందుగా సిపిఐ నేతలు గిరి ప్రసాద్ స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారోత్సవాలకు సూచికగా అరుణ పతాకాన్ని బెజవాడ రవిబాబు ఆవిష్కరించారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రహీం, మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో బెజవాడ రవి బాబు మాట్లాడుతూ,రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర గొప్పదని,భూమి,భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం తమ ప్రాణాలు అర్పించి పోరాటం కొనసాగించారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గార్ల,బయ్యారం, ఇల్లెందు ప్రాంతాల్లో నిజాం సర్కార్కు వ్యతిరేకంగా ఉద్యమాలు జరిగాయని దీంతో రజాకార్ల తూటాలకు 50 మంది దాకా బలయ్యారని వారి మృతదేహాలను గ్రామాల్లో ఊరేగించి పైశాచికానందం పొందారని తెలిపారు.మధిర నియోజకవర్గంలో ప్రతి ఊరు నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిందని మధిర పక్కనుండే అల్లీనగరం గ్రామస్తులు రజాకార్లను తరిమి తరిమి కొట్టారని తర్వాత.. మరింత సేనలతో వచ్చి..ఇళ్లు తగలబెట్టి.. గ్రామంలో విధ్వంసం సృష్టించారని తెలిపారు. గోవిందపురంలో ఇలాంటియూ ఘటనే జరిగిందని తెలిపారు.రజాకార్ల అరాచకాలతో చితికిపోయిన బతుకులన్నీ కమ్యూనిస్టు నాయకుల పిలుపుతో బంధుకులు పట్టి ముందుకు కదిలాయి పలుగు, పారా, కారంయు, రోకలి బరిసెలు ఇలా ఏది దొరికితే అది పట్టుకొని ఆడ మగ అనే తేడా లేకుండా అంతా సాయుధులై ముందుకు కదిలి,నిజాం పోలీసులకు రాజాకారులకు కమ్యూనిస్టులు చమటలు పట్టించారని తెలిపారు.ఈ పోరాటంలో మధిర ప్రాంతం నుండి నల్లమల గిరి ప్రసాద్,వాసిరెడ్డి వెంకటపతి ఇంకా అనేక మంది నేతలు రజాకారులను తరిమి కొట్టారని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా ఈ ప్రాంతంలో 10లక్షల భూములను పేదవారికి పంచినట్లు గుర్తుచేశారు.నాలుగు వేల మంది అమరవీరుల బలిదానంతో స్వరాజ్యాన్ని సాధించారని అన్నారు.రైతంగ సాయిధ పోరాట స్ఫూర్తితో ప్రజా ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు,సిపిఐ సీనియర్ నాయకులు మంగళగిరి రామాంజనేయులు, చెరుకూరి వెంకటేశ్వర్లు,మడుపల్లి లక్ష్మణ్,తలారి రమేష్,కొండూరి నాగేశ్వరావు,రంగు నాగ కృష్ణ,పరుచూరి రాము, జిల్లా బ్రమ్మం,గోపి తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యమంటే ఇదేరా భాయ్



దేవరకొండ పట్టణంలోని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ సాజిద్ హుస్సేన్ ను శివాజీ నగర్ టైగర్స్ యూత్ గణేష్ మండపం సభ్యులు గణేష్ నిమజ్జనం సందర్భంగా గురువారం ఘనంగా సన్మానించారు. హిందూ,ముస్లిం భాయ్ భాయ్ అనే విధంగా ఒకరికొకరు సోదరులుగా వ్యవహరించి ఐక్యంగా ఉండాలని,మనమంతా మనుషులమని,మానవత్వమే మన మతమని,మత సామరస్యాన్ని కాపాడుకోవాలని టైగర్స్ యూత్ సందీప్, అజయ్, రఘునాథ్ మల్లి, కళ్యాణ్, వినయ్, శరత్,తదితరులు పిలుపునిచ్చారు.

జనంసాక్షి , దేవరకొండ

# మెనూప్రకారం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించాలి

## జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి, మండల ప్రత్యేక అధికారి బి. శ్రీనివాస రావు

**వేములపల్లి సెప్టెంబర్ 11(జనంసాక్షి):** ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు శుచి శుభ్రత తో కూడిన నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని నల్లగొండ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, వేములపల్లి మండల ప్రత్యేక అధికారి బి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆమనగల్లు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం వేములపల్లి పాఠశాలలను స్థానిక అధికారులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాలల పరిశుభ్రతను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారము విద్యార్థు లకు భోజనం అంది చాలని విద్యార్థు లకు బోధన విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత పాఠశాలల ప్రధానో పాధ్యాలను ఆదేశించారు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి అంటు వ్యాధులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దండ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ బహునూతల హేమలత, మండలవిద్యాధికారి లక్ష్మణ్ నాయక్, కస్తూర్బా గాంధీ బాధికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం సీనియర్ నాయకులు
# గుండు అబ్బయ్య విగ్రహ ఆవిష్కరణ

**ఆత్మకూర్ ఎస్.. (జనంసాక్షి):** మండల పరిధిలోని గట్టిగల్లు గ్రామానికి చెందిన సీనియర్ సిపిఎం నాయకులు గుండు అబ్బాయ్య ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో ఆయన విగ్రహాన్నీ గురువారం ఆవిష్కరించారు. పార్టీ కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో గుండు లింగయ్య, గుండు రమేష్, గుండు చిన్న లింగయ్య, గుండు పెద్ద లింగయ్య,రాచకొండ రమేష్, మద్ది రమేష్, బుర్ర సోమయ్య, దండం పెల్లి కృష్ణయ్య, బైరు వెంకన్న, శంకర్, గుండు శ్రవణ్, పాల్గొని తదితరులు నివాళులు అర్పించారు.



గుండు అబ్బయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న లింగయ్య రమేశ్.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

-సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చని, క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి రాజీమార్గమే రాజమార్గం కావున ఈ నెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవడానికి లోక్ అదాలత్ అనేది ఒక మంచి అవకాశమని, అనవసర గొడవలకు, పట్టింపులకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు.జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశమున్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ - అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు.జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వేతనాలు పెంచాలి

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 11 (జనంసాక్షి)** రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.ఎక్కువ పని తక్కువ జీతంతో ఎవరైనా పని చేస్తున్నారు అంటే ఆది కేవలం ప్రైవేట్ ఉపాధ్యాయులేనని అన్నారు.పెరిగిన ధరలతో చాలీచాలని జీతాలతో ప్రైవేట్ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు,అవస్థలు పడుతున్నారని,ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతి గదులకే పరిమితమై భోదనలు అందిస్తున్నప్పటికీ వారికి జీతం 15 వేల నుంచి 20 వేలు మాత్రమే ఇస్తున్నారని విద్యార్థుల దగ్గర నుండి వేల రూపాయలు వసూలు చేస్తూ ఉపాధ్యాయులకు జీతాలు పెంచేందుకు మాత్రం యాజమాన్యాలకు మనసొప్పడం లేదని అన్నారు. కనీస వేతనం నెలకు 30 వేల రూపాయలు ఇవ్వాలని లింగం గౌడ్ అన్నారు.

# ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్న పోతురాజు నరహరి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి)** దామరచర్ల మండల పరిధిలోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ గా విధులను నిర్వహిస్తున్నటువంటి పోతురాజు నరహరి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డు దక్కించుకున్నారు. స్థానిక శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును గురువారం నాడు అందుకున్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడతూ, ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ అవార్డును ప్రతిభ,నిబద్ధత,విద్యార్థుల పట్ల అంకితభావం,సమగ్ర విద్యా సేవలకు కేటాయించడం గుర్తింపుగా భావిస్తున్నానని ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని తెలియజేశారు. ప్రభుత్వం పేద- మధ్యతరగతి విద్యార్థులకు అందిస్తున్న ఉచిత విద్య,వసతి అవకాశాలను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందే విధంగా కృషి చేస్తు,వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా విధులను నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకి తన తోటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు....



# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రతి ఒక్కరికి ఉచిత న్యాయ సహాయం అందించడానికి న్యాయ సేవాధికార సంస్థ ముందుంటుందని సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఫర్హీన్ కౌసర్ అన్నారు.పది రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థతో సమన్వయంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గృహహింస కేసుల గురించి మహిళలకు అవగాహన కల్పించి భార్యకు భర్త నుండి కల్పించే భరణం గురుంచి వివరించారు.మహిళలు లేనిదే జీవం లేదని, ఎంతో ఓర్పు సహనం కలిగి ఉంటారని అన్నారు. అలాంటి మహిళలు ఎంతో వేధింపులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు.జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి మాట్లాడుతూ సృష్టిలో మహిళల పాత్ర చాలా కీలకమని,మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు.మహిళల రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెచ్చారని తెలిపారు.18 సంవత్సరాల లోపు అమ్మాయిలు జోలికి పోతే పోక్సో చట్టం ద్వారా కఠిన శిక్షలు విధిస్తుందని, పెళ్ళైన తర్వాత అత్త ఇంటి నుండి భర్త నుండి వేధింపులు ఉంటే గృహహింస చట్టాలను తెచ్చారని అన్నారు.మహిళలు పని చేసే చోట ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా పనిచేసుకోవాలని, పని ప్రదేశాలలో ఎలాంటి లైంగిక వేధింపులు జరగకుండా ఉండాలని చట్టం తీసుకొచ్చారని తెలిపారు.ఇలా అనేక రకాలుగా మహిళల రక్షణ కోసం చట్టాలు ఉన్నాయని, వాటిని తెలుసుకొని ఉపయోగించుకోవడం కోసమే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొంపల్లి లింగయ్య,మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రాజు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బి.వెంకటరత్నం, బి.ప్రవీణ్ కుమార్,పెండం వాణి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి,వినోద్, డిఎల్ఎస్ఏ మెంబర్స్ మధు, వెంకటేశ్వరరావు, సందీప్, మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్సియల్ లిటరసి తేజస్విని, భవ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల 100కు పైగా ఫోన్స్ రికవరీ చేస్తున్న జిల్లా పోలీస్

## మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైన సిఈఐఆర్ లో నమోదు చేయాలి:సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 100 ఫోన్లను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు అందేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనదని అన్నారు.మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నామని మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుందన్నారు. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారని తెలిపారు.మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ వారు సీఈఐఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని వివరించారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారని, ఇతర రాష్ట్రాల వారి నుండి కూడా ఈ మొబైల్స్ ను రికవరీ చేశారన్నారు.పోలీసులు ప్రజల ఆస్తుల రక్షణలో అనుక్షణం ప్రజల పక్షాన పని చేస్తున్నారని, తప్పుడు ప్రవర్తన కలిగిన వ్యక్తులకు, నేరాలకు పాల్పడే వారికి ఫ్రెండ్లీ పోలీస్ ఉండదన్నారు. సామాన్యుల పట్ల మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్ అన్నారు.ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పోలీసు శాఖ కృత నిశ్చయంతో పని చేసి భారీగా ఫోన్స్ రికవరీ చేసి భాదితులకు అందించినట్లు తెలిపారు. సైబర్ మోసాల గురించి చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని అన్నారు. తిరిగి ఫోన్లు పొందిన బాధితులు జిల్లా పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాలువలోకి దూకి వృద్ధురాలు అత్మహత్య

**చిలుకూరు,సెప్టెంబర్ 11(జనంసాక్షి):** మండలంలోని రాంచంద్రనగర్ గ్రామ శివారు నందు ఉన్న RK మేజర్ కాలువ లో వృద్ధురాలి మృతదేహం కనిపించింది. ఎస్.ఐ సురేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెన్ పహాడ్ మండలం, చీదేళ్ల గ్రామానికి చెందిన మర్రిపల్లి పాపమ్మ, వయస్సు: 70 సం,,లు, కులం: మంగలి, ఆమె గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాదపడుతూ బుధవారం నాడు బరాఖత్ గూడెం వద్ద ఆటో దిగి N.S.P కాలువలో దూకి ఆత్మహత్య చేసుకోగా, గురువారం రాంచంద్రనగర్ గ్రామ శివారు నందు ఉన్న RK మేజర్ కాలువ లో శవమై తేలింది. మృతురాలి చిన్న కొడుకు మర్రిపెళ్ళి ఉపేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్. ఐ సురేష్ రెడ్డి తెలిపారు.

## రైతు ప్రాణం కాపాడిన పోలీస్

### అపస్మారక స్థితిలో ఉన్నరైతుకు సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ నరేష్



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** గుండెపోటుతో అపస్మారక స్థితిలో పడిపోయిన రైతును, డ్యూటీ చేసే కానిస్టేబుల్ సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ఘటన హుజూర్ నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. గురువారం పట్టణంలోని గోవిందపురానికి చెందిన కుడి తొట్టి స్వామి యూరియా కోసం క్యూలో నిలబడగా ఒక్కసారిగా స్వామికి హార్ట్ స్ట్రోక్ రావడంతో అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ నరేష్ వెంటనే సిపిఆర్ చేసి వ్యక్తిని కాపాడారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ నరేష్ ని పట్టణవాసులు అభినందించారు. జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న ప్రతి పోలీసు సిబ్బంది సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండేలా గతంలోనే శిక్షణ ఇవ్వడం జరిగిందని పోలీసు అధికారులు తెలిపారు.



# వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యం




**చింతలపాలెం (జనంసాక్షి)** గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం (రావే ) లో భాగంగా ఆంధ్ర లయోలా కళాశాల చెందిన బి యస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (%ూ=ూ%) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కె.వి.కె శాస్త్రవేత్త పి.అక్షిత సాయి ( ఎంఎస్సి ఎక్సటెన్షన్ ) తెలిపారు. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం లోని చింతలపాలెం రైతువేదిక యందు నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం, వెన్ డయాగ్రమ్,పై చార్ట్,చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి మరియు గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం ,నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణ కు ఆచరిస్తున్న మొదలగు విధానాల అంశాలపై, పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహనా కలిపించారు.అదేవిధంగా రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు. రైతులు ఒకే పంట కాకుండా సమగ్ర వ్యవసాయం చేస్తూ సరియైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచిదిబడులు పొందవచ్చునని అదేవిధంగా కెవికె గడ్డిపల్లి వారు రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి కార్యక్రమంలో పాల్గొన్న పి.అక్షితసాయి రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్యారాణి, కెవికె శాస్త్రవేత్త సిహెచ్.నరేష్ మరియు గ్రామ రైతులు గొంగిరెడ్డి వెంకటప్పారెడ్డి, వెంకటరెడ్డి,నాగార్జున రెడ్డి,వ్యవసాయ విద్యార్థినిలు సమత,సరళ,మేఘన ,అఖిల,గీతిక పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ..



**కనగల్, సెప్టెంబర్ 11 (జనం సాక్షి)** కనగల్లు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 20 మంది పేద విద్యార్థులకు యూత్ ఫర్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్, %చీవీమీ% స్టడీ మెటీరియల్ గురువారం పాఠశాల ఆవరణలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సృజనా కుమారి, ఉపాధ్యాయులు ఆరూరి జానయ్య, కర్ణాకర్, శ్రీరాములు, మాధవి లత,కవిత, ఆశ్ర, అరుణ, జానయ్య, ఫౌండేషన్ సభ్యులు శిరసావాద సైదులు, తిరుపతి, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జూలూరు జెడ్పీహెచ్ఎస్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 11(జనం సాక్షి)** మండలంలోని జూలూరు గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందించే ఆహార నాణ్యతను పరిశీలించారు. రోజువారీ మెనూ ప్రకారం వంటకాలు ఇస్తున్నారా అనే విషయాన్ని తెలుసుకున్నారు. భోజనం రుచికరంగా, తగిన మోతాదులో ఇస్తున్నారా అని విద్యార్థులను నేరుగా అడిగి సమాచారం సేకరించారు. అలాగే, తరగతుల నిర్వహణ, పదో తరగతి విద్యార్థుల సంఖ్య, గత విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం వంటి అంశాలను తెలుసుకున్నారు. ఈ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎక్కువ మార్కులు సాధించిన 250 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పిల్లల హాజరు, గర్భిణీలు, బాలింతల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ నాణ్యమైన పౌష్టికాహారం, పాలు, గుడ్లు అందిస్తున్నారా అని ప్రశ్నించారు. బలహీనంగా ఉన్న పిల్లలకు బాలామృతం ప్లస్ అందించాలనే సూచనలు ఇచ్చారు. పిల్లలకు రోజుకు రెండు పూటలా ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.